# రైతాంగం సుభిక్షంగా ఉండాలి.. సమృద్ధిగా వర్షాలు కురవాలి..

**భీంగల్‌లో వైభవంగా,కులమతాలకు అతీతంగా ఊర పండుగ..**

**ప్రతి రైతు కుటుంబంలో సంతోషం నిండాలి..**

**ముక్కోటి దేవతలను వేడుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి..**



**నవగీతం, భీంగల్ ప్రతినిధి:** భీంగల్ పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతున్న "ఊర పండుగ" మహోత్సవంలో బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముక్కోటి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం ప్రార్థించారు.కులమతాలకు అతీతంగా ఘనంగా ఊర పండుగభీంగల్ పట్టణ ప్రజలందరూ కులమతాలకు, అన్ని వర్గాల కుల సంఘాలకు అతీతంగా, చిన్న-పెద్ద తేడా లేకుండా ఏకతాటిపైకి వచ్చి ఈ ఊర పండుగను ఒక పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవడం పట్ల ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సామూహిక ఉత్సవంలో తాను భాగస్వామి కావడం, భక్తిశ్రద్ధలతో ఆ దేవతామూర్తులను దర్శించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలుభీంగల్ ప్రాంతంలో అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ప్రస్తుతం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, ఆ దేవతామూర్తులు కరుణించి తక్షణమే సమృద్ధిగా వర్షాలు కురిపించాలని, తద్వారా పంటలు బాగా పండి, భీంగల్‌లోని ప్రతి ఒక్క రైతు కుటుంబంలో, ప్రతి ఇంట్లో సంతోషం నిండాలని మనస్ఫూర్తిగా మొక్కుకున్నట్లు వెల్లడించారు.భీంగల్ పట్టణ ప్రజలు ఎంతో మంచివారని, అమాయకులని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. ఇంతటి నిష్కల్మషమైన ప్రజలు భక్తితో పెట్టుకున్న మొక్కులను ఆ దేవతలు తప్పక మన్నిస్తారని ఆయన పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలోనే వర్షాలు పడి, ఈ ప్రాంతం సుభిక్షంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పండుగ సందర్భంగా భీంగల్ పట్టణ ప్రజలందరికీ, వివిధ కుల సంఘాల నాయకులకు, భీంగల్ విడీసీ సభ్యులకు, ఎమ్మెల్యే వేముల ఊర పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మరియు భీంగల్ పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యం లో ఒక ఆయుధం

**ఎస్ఐఆర్ నిర్లక్ష్యం చేయవద్దు**

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**నవగీతం, రాయికల్ ప్రతినిధి:** రాయికల్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పై పట్టణ కో ఆర్డినేటర్ లు, బిఎల్ఎ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య.వార్డులో గ్రామాల్లో ప్రతి ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన చేపట్టాలని, బి ఎల్ వో లు పంపిణీ చేసిన ఓటర్ ఏ మీన్యూమరేషన్ గణన పత్రాలలో సరైన సమాచారం పూరించే విదంగా వార్డు గ్రామ ప్రజలతో కలిసి నాయకులు చొరవ తీసుకోవాలి.వార్డులో గ్రామాల్లో ఇంటింటి కి గణన పత్రాలు పంపిణీ చేసిన కుటుంబాలు,ఇంకా గణన ఫారం అందుకొని కుటుంబాల సంఖ్య తెలుసుకోవాలి.

పెండింగ్‌లో ఉన్న కుటుంబాల వివరాలు తీసుకోవాలి వారి వివరాలు నమోదు కు చొరవ తీసుకోవాలి.అర్హులైన ప్రతి కుటుంబం సర్వేలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పార్టీ బిఎల్ ఏ ఫీల్డ్ సిబ్బంది పనితీరు సమీక్ష చేయాలి.

ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు,ప్రజల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం పార్టీ దృష్టికి తీసుకురావాలి.నిర్దేశిత గడువులో సర్వే పూర్తి చేయడానికి బిఎల్ఎ లు కార్యాచరణ చేపట్టాలి అని అన్నారు.2002 లో రాయికల్ గత నియోజకవర్గం బుగ్గారం కావున ఆలోచించి నింపాలి. ప్రజలకు అవగాహన కల్పించాలని.2002 ఓటు ఉన్న వారు లేని వారు విషయం లో ఫారం నింపే విషయం లో అవగాహన కల్పించడం.దఎస్ఐఆర్ ప్రక్రియ ఇదే చివరి రోజు అనుకొనే గణన ఫారం బిఎల్ఓ కు అందజేయాలి.నిర్లక్షంచేయవద్దు ఓటు అనేది ప్రజాస్వామ్యం లో ఒక ఆయుధం అని అన్నారు .ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు వాసం రాజేందర్ ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి కోల శ్రీనివాస్ డిసిసి జిల్లా కార్యదర్శి యం ఏ ముఖిద్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుద్య సురేందర్ నాయక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ మాజీ ఎంపీపీ సంధ్యారాణి మాజీ ఏఎంసి చైర్మెన్ రాజి రెడ్డి మాజీ కే డి సి సి సభ్యుల రవిందర్ రెడ్డి సర్పంచ్ బెజ్జంకి మోహన్ సర్పంచులు కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు చిరుత పులులు హతం!


**భీంగల్,ధర్పల్లిలో కళేబరాలు వెలికితీత..**

**చిరుత గోళ్లు, చర్మం కోసం వేటగాళ్ల నీచ పని...**

**పెద్ద పులి కోసం వెతుకుతోన్న క్రమంలో కొత్త ట్విస్ట్...**

**చిరుతను చంపిన నిందితులను పట్టించిన జాగిలం..**

**అధికారికంగా వివరాలు వెల్లడించనున్న సీపీ సాయి చైతన్య.**





**.నవగీతం,భీంగల్** :నిజామాబాద్, కామారెడ్డి అడవుల్లో వన్యప్రాణుల రక్షణ గాలిలో దీపంలా మారినట్లుగా కనిపిస్తోంది. కొద్ది రోజులుగా అడవిలో ఏం జరుగుతోందో ఎవ్వరికీ అంతు చిక్కడం లేదు. బయో డైవర్సిటీకి ఆయువు పట్టు లాంటి క్రూర మృగాలు తరచూ ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. పులి కోసం వెతుకుతున్న క్రమంలో కమ్మర్ పల్లి

రేంజ్ అటవీ అధికారులు, పోలీసులకురెండేళ్ల వయసు కలిగిన చిరుత పులి కళేబరం దొరికింది. పెద్ద పులి కోసం వేట కొనసాగిస్తున్న అటవీ, పోలీస్ బృందాలకు కొత్త వ్యవహారం చిక్కడంతో అవాక్కు అవ్వాల్సి వచ్చింది. భీంగల్ ఫారెస్ట్ లో వెలుగు చూసిన ఈ ఘటన కూపీ లాగితే మరో లింక్ పోలీసులు, అటవీ శాఖ ఛేదించారు. ధర్పల్లిలో కొంత మంది దుండగుల చేతుల్లో మరో చిరుత పులికి సంబంధించిన గోళ్లు, చర్మం, వాటి కోర పళ్లు లభించాయి. ఒకే సారి రెండు చిరుత పులులు మృత్యు వాత పడిన ఘటన వెలుగు లోకి రావడం కలకలం రేపుతోంది. అడవిలో జంతువులకు రక్షణేలేదన్న వాస్తవం తేటతెల్లం అవుతోంది. భీంగల్ అడవిలో జాగిలాలతో పరిశోధన చేసిన పోలీసులకు నిందితుడు ఇట్టే దొరికిపోయినట్లు తెలిసింది. కొద్ది గంటల క్రితమే చిరుత మృతి చెందిన ప్రాంతానికి దుండగులు వచ్చి వెళ్లగా జాగిలం పసిగట్టింది. ఆరు కిలో మీటర్లు మేర పరుగులు తీసి దుండ గుడు నివాసం వద్ద కూర్చోవడం పోలీసు, ఆటవీ అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది.

**విలవిల్లాడుతోన్న క్రూరమృగాలు..**

కామారెడ్డి జిల్లాలో ఎస్ 12 పులి జాడ కనుమ రుగైన తర్వాత నిజామాబాద్లో జె1 అనే మూడున్నరేళ్ల మగ పులి సైతం కనిపించడం లేదు. కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్లా ఆటవీ క్షేత్రాల్లో ఎక్కడుందో అంతు చిక్కడం లేదు. ఎటు నుంచి ఎటు వెళ్లిందో నిర్ధారణ కాలేదు. రెండు నెలల క్రితం కనిపించిన పులి ఆచూకి... ఆ తర్వాత ఎలాంటి ఆధారం దొరకలేదు. పెద్ద పులి ప్రాణాలతో ఉన్నట్లా? లేనట్లా? అనే చర్చ నడుస్తోన్న క్రమంలో భీంగల్, ధర్పల్లి అడ పుల్లో చిరుత పులులు చనిపోవడం సంచల నంగా మారింది. నిత్యం జాతీయ రహదారి 44పై రోడ్డు ప్రమాదాల్లో చిరుత, ఎలుగు బంటి, జింకలు, దుప్పిలు మృతి చెందుతు న్నాయి. వేటగాళ్ల ఉచ్చులో మరికొన్ని చని పోతున్నాయి. విష ప్రయోగాల్లోనూ మృత్యు వాత పడుతుండటంతో అటవీ క్షేత్రాలు వెల వెలబోవాల్సి వస్తోంది. వరుస ఘటనలు ఆడ విలో జంతువుల ఆవాసాలకు రక్షణ ఉన్నదా? అన్న ప్రశ్నకు తావిస్తున్నట్లుగా మారింది. అడవి జంతువులను వేటాడుతున్న ముఠా లతో క్రూరమృగాల మనుగడ ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఏర్పడింది.

**తెర వెనుక భారీ ముఠా...?**

చిరుత పులులను, పెద్ద పులులను వేటాడి చంపి వాటి గోళ్లు, చర్మం. సేకరించేందుకు పెద్ద ముఠాలే పని చేస్తున్నట్లుగా అనుమానాలు బల పడుతున్నాయి. పోలీసులు నాలుగైదు రోజులుగా ఇదే వ్యవహారంపై కూపీ లాగుతుండగా వీస్తూ పోయే అంశాలు బయట పడ్డాయి. దుండ గులు తుపాకులు పట్టుకుని అడవుల్లో వేటాడుతున్నట్లుగా ప్రచారం జరు గుతోంది. కొంత మంది ఇదే పనిగా రాత్రి కాగానే అడవుల్లోకి చొచ్చు కొచ్చి క్రూర మృగాలను, జింకలను వేటాడి చంపుతున్నట్లుగా అర్థం అవు తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రిజర్వ్ ఫారెస్ట్లో 400 పైగా చిరుత పులులు ఉన్నాయి. వీటికి తోడుగా ఏడాది కాలంగా పెద్ద పులులు రాకతో అడవికి కొత్త అందం చేకూరినట్లైంది. వచ్చిన పులులు వచ్చినట్లే కనుమ రుగు కావడంతో అడవి బోసిపోవాల్సి వస్తోంది. చిరుత పులి దాడులు, పాద ముద్రికలు నిత్యం ఎక్కడో ఒక చోట వెలుగు చూడటం నిత్యకృత్య మవుతున్న ఘటనలే. జనావాసాల్లోనూ చిరుతలు వచ్చి పోతున్నాయి. పలు ప్రాంతాల్లో దాడులు చేస్తున్నాయి. అడవిలో చెట్లు నరికే వాళ్లతోనే ఎక్కువగా వన్య మృగాలకు ప్రాణ ముప్పు పొంచి ఉంది. గొడ్డళ్లు, కరెంట్ తీగలు, ఎయిర్ పిస్టోళ్లతో అడవి జంతువులను వేటాడుతున్నారు. లింగం పేట మండలంలో ఈ తరహా ముఠా గుట్టు గతంలో రట్టు చేయబడింది. ఇప్పుడు భీంగల్, ధర్పల్లి ఏరియాలో చిరుతలను చంపినట్లుగా తేల డంతో అంతటా చర్చనీయాంశం అవుతోంది..

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**నవగీతం, జగిత్యాల ప్రతినిధి:** జాతీయ జల మిషన్ క్యాచ్ ద రైన్ జల ప్రతిజ్ఞ చేసిన అధికారులు ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ...పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 87 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం నీటిని ఆదా చేయడం మరియు ప్రతి నీటి చుక్కను సేకరించుటకు సహకారం అందిస్తామని జాతీయ జల మిషన్ జల ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ లు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ



**నవగీతం,రాయికల్ ప్రతినిధి:** రాయికల్ మండల వడ్డే లింగాపూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డే లింగాపూర్,చింతలూరు గ్రామాల గీతా కార్మికులకు,తాట్లవాయి గ్రామంలో తట్లవాయి గ్రామాలకు చెందిన కల్లుగీత కార్మికులకు 100 శాతం సబ్సిడీతో 160 కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, సర్పంచ్ లు మానస సాయి కుమార్ గౌడ్,ఆకుల మల్లేశం,బనావత్ రమేష్,జ్యోతి సంతోష్,ఉప సర్పంచ్ లు,బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, ఎంపిడిఓ చిరంజీవి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు,పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి ,మాజీ ఎంపీపీ సంధ్యారాణి,కోల శ్రీనివాస్,డిసిసి జిల్లా కార్యదర్శి యం ఏ ముఖీధ్, జిల్లా పార్టీ ఎస్టీ సెల్ సురేందర్ నాయక్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,సర్పంచ్ లు ప్రసాద్,మహేందర్,గౌడ సంఘం అధ్యక్షులు మహేష్ గౌడ్, సర్పంచులు, నాయకులు, ఎక్సైజ్ అధికారులు మండల గ్రామ నాయకులు గౌడ సంఘం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల రాకతో రైతుల కళ్ళల్లో ఆనందం

**సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ స్ఫూర్తి దాత తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం**



**నవగీతం,తల్లాడ ప్రతినిధి:** సీతారామ రాజీవ్ లింకు కెనాల్ ద్వారా గోదావరి జలాలు వచ్చిన సందర్భంగా తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ లో మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏనుకూరు రాజీవ్ లింకు కెనాల్ ను సందర్శించారు.ఈ సందర్భంగా సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా లక్ష 25 వేల ఎకరాలకు నీరందడం ద్వారా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గోదావరి జలాల్ రావడానికి పట్టుదలతో కృషి చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. గోదావరి జిల్లాల రావడానికి కృషి చేసిన జిల్లా మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాఘమయి దయానంద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

